హైదరాబాద్ వార్త

అంబేద్కర్ పేరు ఖరారు చేయడం హర్షణీయం - డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ పేరును ఖరారు చేయడం పట్ల డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో కార్పొరేటర్‌లు, నేతలతో కలిసి అంబేద్కర్, ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందుబాటులోకి వచ్చేలా అంబేద్కర్ కృషి చేసిన మహనీయుడని తెలిపారు.

సమైక్యతా ర్యాలీని విజయవంతం చేయండి : తెలంగాణ జాతీయ సమైక్యతా ర్యాలీని విజయవంతం చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సూచించారు. శుక్రవారం సమైక్యతా వజ్రోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారాసిగూడ నుంచి ఉదయం 11 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నం 12:30 గంటలకు సీతాఫల్‌మండి వద్ద ముగుస్తుందని తెలిపారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ర్యాలీ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిపారు. అన్ని వర్గాలకు చెందిన దాదాపు 15వేల మందితో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ర్యాలీని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎంసీ దశరథ్, నోడల్ అధికారిణి మాధవి, గోపాలపురం ఏసీపీ నెమలికంటి సుధీర్, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ గోదేషి నరేష్ పాల్గొన్నారు.

సమైక్యతా వజ్రోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న ఎన్టీఆర్ స్టేడియం

ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, సోమేష్‌కుమార్

- స్టేడియం రూపురేఖలను మార్చివేసిన వజ్రోత్సవ వేడుకలు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

ధర్నాచౌక్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ సమైక్యతా వజ్రోత్సవాలకు ఎన్టీఆర్ స్టేడియం ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈనెల 16, 17, 18 తేదీలలో తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల పేరుతో ఘనంగా నిర్వహించబోతున్న విషయం తెలిసినదే. అందులో భాగంగా ఈనెల 17 వ తేదీ ఎన్టీఆర్ స్టేడియంలో జరగబోయే సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు.

ఎన్టీఆర్ స్టేడియం రూపురేఖలు మర్చేసిన వజ్రోత్సవ వేడుకలు : మొన్న మొన్నటి వరకు చెత్త రిక్షాలతో, మట్టి దిబ్బలతో డంపింగ్ యార్డును తలపించే రీతిలో ఉండే ఎన్టీఆర్ స్టేడియం రూపు రేఖలను ఈ వేడుకలు మార్చివేశాయి. గతంలో ఎన్టీఆర్ స్టేడియంలో ఏదైనా కార్యక్రమం లేపాక్షి మేళా, కార్తీక దీపోత్సవం లేదా మరేదైనా కార్యక్రమాలు నిర్వహించే సమయంలో కొద్ది ప్రదేశం శుభ్రం చేసి ఆ కార్యక్రమాలు నిర్వహించే వారు తప్ప స్టేడియంలో ఉన్న మట్టిదిబ్బలు, చెత్త చెదారం పూర్తిగా ఎప్పుడూ శుభ్రం చేయలేదు. కానీ ఈ సారి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమైక్యతా వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియం మొత్తం నూతన శోభను సంతరించుకుంది. గతంలో ఎన్టీఆర్ స్టేడియంకు చుట్టూ 6 గేట్లు ఉండగా రేపు జరగబోయే వజ్రోత్సవ వేడుకలకు అదనంగా మరో ఐదు చోట్ల గోడలు పగుల కొట్టి కొత్తగా ప్రవేశద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా స్టేడియం బయట ఫుట్ పాథ్‌పై కూరగాయలు, టీ కొట్లు, చెరుకురసాలు, టిఫెన్‌లు వంటి అనేక వ్యాపారాలు తాత్కాలిక షెల్టర్లతో అనేక మంది కొనసాగించే వారు. ఈ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా అధికారులు ఫుట్‌పాథ్‌లపై ఉన్న అన్ని వ్యాపార డబ్బాలను, షెల్టర్‌లను తొలగించి, శుభ్రం చేయించారు.

ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు : ఎన్టీఆర్ స్టేడియంలో రేపు జరగనున్న తెలంగాణ సమైక్యతా వజ్రోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, సత్యవతీ రాథోడ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ శ్రీలతారెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి, అధికార ప్రతినిధి సోమేష్‌కుమార్, పోలీస్ ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షించారు. వజ్రోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో హాజరయ్యే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చేస్తున్న ఏర్పాట్లను వారు స్వయంగా పరిశీలించారు.

తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకుందాం : పశుసంవర్ధక శాఖామంత్రి తలసాని శ్రీనివాసయాదవ్: తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 17న జరగబోయే తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుందామని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ పిలుపునిచ్చారు. రాచరిక వ్యవస్థనుండి ప్రజాస్వామ్యంలోకి అడుగిడి, 75 సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల పేరుతో ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించటం అభినందనీయమని అన్నారు. వజ్రోత్సవాలలో భాగంగా 16 వ తేదీ అన్ని నియోజకవర్గాలలో ర్యాలీలు ఉంటాయని, 17 వతేదీ పీపుల్స్ ప్లాజా నుండి ప్రజా ప్రతినిధులు అందరూ ర్యాలీగా ఎన్టీఆర్ స్టేడియం చేరుకుంటారని, ఎన్టీఆర్ స్టేడియంలో కళాకారులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సభ నుద్దేసించి ప్రసంగిస్తారని తెలిపారు.

ఎక్కడి గుంతలు అక్కడే

పాడై పోయిన 80 శాతం నగర రోడ్లు
ప్రధాన రహదారుల్లోనే ఈ దుస్థితి.. ఇక కాలనీల్లో ఏంటీ పరిస్థితి !!
మరమ్మతులకు ఏటా రూ. 500 కోట్ల వ్యయం చేస్తున్నట్లు చెబుతున్న సర్కార్
ఇప్పటికైనా త్వరగా మరమ్మతులు చేయాలంటున్న జనం !!

హైదరబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : వరుసగా కురుస్తున్న వానలతో నగరంలోని రోడ్లన్నీ గుంతలు పడి మరింత దారుణంగా తయారయ్యాయి. కొన్ని చోట్ల బిటి రోడ్డుపై ఇసుక మేటలు వేయడంతో వాహనాలు స్కీడ్ అయి కింద పడుతున్నారు. మరి కొన్ని చోట్ల గుంతల్లో నీళ్లు నిండినా.. రోడ్డేననుకుని వెళ్లే వాహనదారులు ఆ గుంతకనిపించక ఢబేల్ మంటూ పడిపోతున్నారు. గత నెల ఆగస్టు నుండి దంచికొట్టే వానలు కురువడంతో నగరంలోని చాలా చోట్ల రోడ్లన్నీ దెబ్బతిన్నాయి.. ఇలాపాడైపోయిన రోడ్లు కొన్ని అయితే అక్కడక్కడా గుంతలతో గతుకులమయం అయిన రోడ్లు మరి కొన్ని ఉంటుండడంతో వాహన దారులు మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నారు. పాడైపోయిన రోడ్లను కొన్ని చోట్ల ఇటీవల జిహెచ్ఎంసి అధికారులు మరమ్మతులు చేశారు. ఇంకా చేయాల్సిన రోడ్లు చాలానే ఉన్నాయి. ఉదా.. అంబర్‌పేట ఛే నెంబర్ రోడ్డు నుండి ఉప్పల్ వరకు రోడ్లన్నీ దారుణంగా ఉంటున్నాయి. అటు అప్జల్‌గంజ్ చార్మినార్, చాంద్రాయణ గుట్ట వెళ్లే దారుల పరిస్థితి అంతే ఉంటోంది. ప్రధాన రహదారుల్లో మాత్రమే పైపై మెరుగులతో రోడ్లు రిపేర్లు చేస్తున్నారని, తమ తమ కాలనీల్లోని రోడ్ల జోళికే రావడం లేదని కాలనీల వాసులు ఆరోపిస్తుండడం గమనార్హం. వారం రోజుల నుండి వర్షాలు పడుతుండడంతో ఆయా రోడ్లు మరింత దెబ్బతింటున్నాయని వారు చెబుతున్నారు. ఇటు తార్నాక, విద్యానగర్ రహదారితో పాటు రామ్‌నగర్ అలాగే ఆర్‌టిసి క్రాస్ రోడ్డుకు వచ్చే ప్రధాన రహదారి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఒక సారి ఈ రోడ్ల మీదుగా వచ్చే వారికే తెలుస్తుందని, ప్రత్యక్ష నరకం అంటే ఎలా ఉంటుందో ఈ దారులపై ప్రయాణాలు చెబుతాయంటున్నారు. అయితే ఈ రోడ్లపై రిపేర్లు చేస్తున్నా కూడా కొన్ని రోజులకే మళ్లీ డ్యామేజ్ అవుతున్నాయని, చాలా ప్రాంతాల్లో వర్షం పడినప్పుడల్లా ఈ రహదారులు చెరువులను తలపించడం షరా మామూలే అవుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ కారణంగానే ఎక్కడ గుంత ఉందో తెలియక ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంటోందంటున్నారు. నగరంలో రహదారుల మరమ్మతుల కోసం అటు బల్దియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలను ఖర్చు చేయిస్తోంది. అయితే వరుస వానలు ఒకటైతే సరైన నాణ్యత కూడా లేక పోవడంతో రోడ్లు పాడవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా చిన్న వానలకే గతుకులు గోతులు తేలి వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరంగా చూస్తే 9వేల కిలో మీటర్ల విస్తీర్ణంలో రహదారులు ఉండగా అందులో 2800లకు పైగా బీటీ రోడ్లు మరో 6వేల కిలో మీటర్ల మేర అంతర్గత సిసి రహదారులు ఉన్నాయి. ఈ అంతర్గత రహదారులు చిన్నపాటి వర్షాలకే అధ్వాన్నంగా మారుతున్నాయి. రామంతాపూర్‌లోని అంతర్గత రహదారులు అయితే కొన్నేళ్లుగా రహదారులు రిపేరు చేయక పోవడంతో మరింత గోతుల మయంగా మారిందని పలువురు చెబుతున్నారు. ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి వచ్చే మరో రహదారి పరిస్థితి ఇంకా దారుణంగా ఉందంటున్నారు. ఈ దారిలో రామంతాపూర్ వరకు ప్రస్తుత రోడ్లన్నీ డ్యామేజ్ అయ్యాయని చెబుతున్నారు. రోడ్ల మేయింటెనెన్స్‌కే ఏటా రూ. 500 కోట్ల వ్యయం చేస్తున్న బల్దియా నాణ్యమైన రిపేర్లు చేయిస్తే బావుంటుందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. రిపేర్లు, కొత్త రోడ్ల నిర్మాణాల్లో క్వారిటీని మెయింటెనెన్స్ చేయాలని చెబుతున్నారు. నెల రెండు నెలల కిందట రిపేర్లు చేసిన రోడ్లను పలువురు గుర్తు చేస్తూ ఎల్‌బి నగర్ , సరూర్ నగర్, మియాపూర్ , కూకట్‌పల్లిలోని కాలనీలు, అలాగే అప్జల్‌గంజ్, చందానగర్, టోలీచౌకిలోని ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు రిపేర్లు చేశారని, నిన్న మొన్న కురిసిన చిన్నపాటి వానలకే తిరిగి గోతులమయం అయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

80 శాతం రోడ్లదీ ఇదే దుస్థితి : కాగా 80 శాతం రోడ్లది ఇదే దుస్థితి అని పలువురు గుర్తు చేస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ నెలలో భారీ వర్షాలకు దెబ్బతిన్న సిఆర్ఎంపి రోడ్లు కాకుండా 80 శాతానికి పైగా జిహెచ్ఎంసి రోడ్లు ఇప్పటికీ అదే స్థితిలో ఉన్నాయంటున్నారు. తీవ్రమైన ఆర్థిక సంక్షోభం కారణంగా వాటి మరమ్మతులు నత్తనడకన సాగుతున్నట్లు మరి కొందరు చెబుతున్నారు. కాగా పెండింగ్‌లో ఉన్న పనులను చేపట్టేందుకు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద రాష్ట్ర ప్రభుత్వం నుండి గానీ, లేదా కేంద్ర సర్కారు నుండి గానీ నిధులు వస్తాయా? అన్న దిశగా ఇటు జిహెచ్ఎంసి వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ప్రైవేటు ఏజెన్సీలు నిర్వహించే 709 కిమీ సమగ్ర రోడ్ మెయింటెనెన్స్ ప్రొగ్రామ్ (సిఆర్ఎంపి) రోడ్లను మినహాయించి నగర పరిధిలోని జిహెచ్ఎంసి రోడ్లన్నీ అత్యంత అధ్వాన్న స్థితికి చేరాయని, కాగా ఈ నవంబర్ లోగా పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని అధికార వర్గాలు చెబుతున్నాయి. 522 కోట్లతో ప్రతిపాదించిన పనుల్లో మొదటి దశలో కాంక్రీట్ సిమెంట్ (సిసి రోడ్లు), ఇంకా బిటుమెన్ (బిటి) రోడ్ల మరమ్మతులు రూ. 256 కోట్లతో మంజూరు అయ్యాయని, రెండో దశలో ప్రతిపాధించిన రూ. 266 కోట్ల మిగిలిన ఇంకా మిగిలాయని వాటికి టెండర్లు పిలువాల్సి ఉందని అంటున్నారు.

ఓల్డ్‌స్టాక్ అమ్మకం కోసం బడామాల్స్ అడ్డదారులు

డిస్కౌంట్‌ల పేరుతో వినియోగదారులకు వల
తక్కువ ధరకే ఎక్కువ వస్తువులంటూ ప్రచారం
నాణ్యత లోపంతో మోసపోయామంటూ వినియోగదారుల గగ్గోలు

హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : మహానగరంలో మాయగాళ్లలకు కొదవ లేదు. ఎటువైపు నుండి ఎవడు దోచుకుపోతాడో తెలియదు. తక్కువ ధరకే ఎక్కువ వస్తువులు, బైవన్ గెట్‌వన్, భారీగా తగ్గింపులు అంటూ పలు మాల్స్, షోరూంలు వినియోగదారులకు వల వేస్తున్నాయి. వినియోగదారులను తమదుకాణాలకు రప్పించడం ఎలా ? వారిని ఎలా దోపిడీ చేయాలి? ఉన్నదంతా ఊడ్చేందుకు ఎటువంటి కసరత్తు మొదలు పెట్టాలి? ఇలా వివిధ కోణాలోల ఆలోచిస్తున్న మాల్‌లో ఏర్పాటైన దుకాణాలు,షోరూమ్స్ నిర్వాహకులు వినియోగదారులను వివిధ ఆఫర్ల పేరుతో ఆకట్టుకొని నిలువుదోపిడీ చేస్తున్నారు. నగరంలో డిస్కౌంట్‌లు, ఆఫర్లు పేరుతో వస్త్ర ప్రపంచంలో కొత్తదందా నడుస్తోంది. సూపర్ సేల్ ఆఫర్, ఫిఫ్టి పర్సెంట్ ఆఫర్, ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటూ వినియోగదారులను ఆకర్షించి బురిడీ కొట్టిస్తున్నారు. ఆఫర్ల పేరుతో ఒకమోసమైతే.. ఆఫర్లలో నాసిరకం సరుకుతోపాటు, గడువు ముగిసిన ఉత్పత్తులను వినియోగదారులకు అంటగట్టి చేతులు దులుపుకుంటున్నారు. పేరుమోసిన షాపింగ్‌మాల్‌లో ఆఫర్‌లో కొనుగోలు చేస్తే వారం తిరగకముందే బట్టలు చినిగిపోయాయంటూ కర్మన్‌ఘాట్‌కు చెందిన రమేష్‌గౌడ్ ప్రభాతవార్త ప్రతినిధితో వాపోయాడు. తమ కూతురు పుట్టిన రోజు సందర్భంగా గతవారం దిల్‌షుక్‌నగర్‌లోని ఓబడా షాపింగ్‌మాల్‌కు బట్టలను కొనుగోలు చేయడానికి వెళ్తే పలురకాల బట్టలను చూపించి వీటిపై ఆఫర్ ఉందని ఇవి కొనుగోలు చేస్తే 50శాతం డిస్కౌంట్ లభిస్తుందని సేల్స్‌బాయ్ చెప్పడంతో షాపింగ్‌మాల్‌పై నమ్మకంతో కొనుగోలు చేసినట్లు రమేష్ తెలిపాడు. సరిగ్గా వారం తిరగకముందే ఆబట్టలు చినిగిపోవడంతో తనకు పాతస్టాక్ అంటగట్టారని గ్రహించి షాప్‌కు వెళ్ళి గొడవకు దిగాడు. దీనికి స్పందించి సదరు నిర్వాహకుడు మీరిచ్చిన డబ్బులకు ఇలాంటి బట్టలే వస్తాయంటూ గద్దించి చెప్పాడు. దీంతో చేసేదేమిలేక మిమ్ములి న్న నమ్మికొనుగోలు చేస్తే ఇలా మోసం చేస్తారా అంటూ నిర్వాహకులపై దుమ్మెత్తిపోశాడు రమేష్‌గౌడ్. ఇలా నగరంలో పలుషాపింగ్ మాల్స్‌లో నిరంతరం ఏదోరమైన మోసాలు జరుగుతూనే ఉన్నాయి.

గమనించకుంటే అంతేసంగతి : వినియోగదారులు సరిగ్గా గమనించకుంటే ఇలానే మోసపోవాల్సి వస్తుంది. వ్యాపారులు ఓల్డ్‌స్టాక్, డ్యామేజ్ బట్టలను అమ్మి చేతలుదులపు కుంటున్నారు. అయితే ఒకటి కొంటే మరొకటి ఉచితం దాంట్లో ఒకటి మంచిగానే ఉంటుంది. అందులో మరొకటి డ్యామేజ్ అయ్యిందో నాణ్యత లేనిదో అంటగట్టేస్తున్నారు. బట్టలు కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడు తాను చెల్లించిన ప్రతి రూపాయికి సంబంధించిన ప్రయేజనాన్ని పొందాలనుకుంటాడు. తాను ఖర్చుపెట్టిన దానికి అసాంతం ప్రయేజనాన్ని కోరుకుంటాడు. కానీ షాపింగ్‌మాల్స్ మోసాల వల్ల మోసపోవాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు.

అంతేకాకుండా వినియోగదారులను ఆకట్టుకునేందుకు పలు రకాల యాడ్స్ రూపంలో వివిధ మీడియాల్లో వస్తుండటంతో వాటిని నాణ్యమైనవిగా నమ్ము తున్నారు. కాబట్టి ఏవస్తువు కొనుగోలు చేసినా దాని నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేస్తే మోసపోకుండా ఉండే అవకాశం ఉందని, లేనిపక్షంలో ఆఫర్ల మసుగులో దోపిడీకి బలి కావాల్సిందేనని పలువురు వినియోగదారుల ఫోరం సభ్యులు తెలుపుతున్నారు.

సినీనటులు అశోక్‌కుమార్‌కు ఆత్మీయ సత్కారం

చిక్కడపల్లి : రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. రమణ కుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుగ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా ప్రముఖ సినీ, దూరదర్శన్, టీవీనటులు అశోక్‌కుమార్‌కు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని 21న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు వివరించారు. ముఖ్యఅతిథిగా దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పి.మధుసూదన్‌రావు హాజరై సత్కరిస్తారని తెలిపారు.

చెత్త లారీనుండి పడిపోవడంతో జిహెచ్ఎంసి కార్మికుడి మృతి

మలక్‌పేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : చెత్త లారీలో కూర్చున్న ఓ జిహెచ్ఎంసి కాంట్రాక్టు కార్మికుడు ప్రమాదవశాత్తు జారి లారీ కింద పడిపోవడంతో మరణించిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ గోపికిరణ్ కథనం ప్రకారం బడంగ్‌పేటకు చెందిన కె.చంద్రయ్య (50) మలక్‌పేట జిహెచ్ఎంసి సిటిఓ కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. కాగా గురువారం ఉదయం విధులకు హాజరైన చంద్రయ్య చెత్త లారీలో కూర్చుని మలక్‌పేటవద్దకు రాగానే ప్రమదవశాత్తు జారీ అదే చెత్త లారీ కింద పడిపోయి తీవ్రగాయాలకు గురై మరణించాడు. దీంతో పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుప్రరికి తరలించి చెత్త లారీ డ్రైవర్ శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చనిపోయిన కార్మికుడి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుడు కొరుడు భూమేశ్వర్ డిమాండ్ చేశారు.

చంద్రయ్య (ఫైల్)

పాతబస్తీలో రౌడీ షీటర్ దారుణ హత్య

చార్మినార్, సెప్టెంబరు 15 , ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురైన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. హాసన్‌నగర్ ప్రాంతానికి చెందిన మునావర్ ఖాన్ అలియాస్ బాబు (30) ను గుర్తు తెలియని వ్యక్తు హాసన్‌నగర్ రోడ్డులోని గ్రాండ్ హోటల్ వద్ద కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. హత్యకు గురైన మునావర్ ఖాన్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా నమోదై ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మునావర్ అలీఖాన్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. పాతకక్షలు కారణంగా మునావర్ ఖాన్‌ను కొంత మంది కలిసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొత్త పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

చిక్కడపల్లి : ఢిల్లీలో నిర్మిస్తున్న నూతన పార్లమెర్ట్ భవనానికి భారతరత్న బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేయడం అభినందనీయమని టిఆర్ఎస్ సీనియర్ నేత సిరిగిరి శ్యామ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో తీర్మాణాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగాకొత్తగా నగరంలో నిర్మిస్తున్న సచివాలయానికి బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని సిఎం నిర్ణయించడం సంతోషంగా ఉందని అన్నారు.

ర్యాలీలను పురస్కరించుకుని నేడు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : తెలంగాణ జాతీయ సమైఖ్య వజ్రోత్సవాలు సెలెబ్రేషన్స్‌లో భాగంగా నగరంలో నిర్వహించే ర్యాలీలను పురస్కరించుకుని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు చోట్ల ట్రాఫిక్ మళ్లింపును చేపట్టనున్నారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ర్యాలీలు ఇలా : ఉప్పల్ పరిధిలో జిహెచ్ఎంసి గ్రౌండ్ నుండి ఉప్పల్ భగాయత్ వయా ఉప్పల్ ఎక్స్‌రోడ్ - ఉప్పల్ మెట్రో స్టేషన్ - నాగోల్ మెట్రో స్టేషన్ - ఉప్పల్ భగయాత్ వరకు 2 కిమీ పరిధిలో ర్యాలీలు జరుగుతాయి. ఇక ఎల్‌బినగర్ పరిధిలో కొత్తపేట హుడా జంక్షన్ నుండి సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వరకు మొత్తం 8 కిమీలు, ఇక మీర్‌పేట పరిధిలో మీర్‌పేట ఎక్స్‌రోడ్ నుండి బాలాపూర్ ఎక్స్‌రోడ్ వరకు 5.5 కిమీలు, ఇబ్రహీంపట్నం పరిధిలో ఇబ్రహీంపట్నం పాత బస్టాండ్ నుండి ఎంఎల్ఏ క్యాంపు ఆఫీసు వరకు 1.3 కిమీలు, అలాగే మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్ ఎక్స్‌రోడ్ నుండి మల్కాజ్‌గిరి ఎక్స్‌రోడ్ వరకు 2 కిమీ ర్యాలీలు సాగుతాయి.

దారి మళ్లింపు ఇలా : ర్యాలీలను పురస్కరించుకుని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఇతర వాహనాలు వెళ్లకుండా రూట్లను క్రమబద్ధీకరిస్తారు. అందుకు అనుగుణంగానే ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయిస్తారు. ఎల్‌బినగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సర్వీస్ రోడ్ నుండి కొత్తపేట జంక్షన్ వరకు అటు నుండి సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వరకు దారి మళ్లిస్తారు. వనస్థలిపురం ట్రాఫిక్ పిఎస్ పరిధిలో సాగర్ రింగ్‌రోడ్ నుండి వచ్చే వాహనాలను బాలాపూర్ వైపునకు మందమల్లమ్మ గార్డెన్స్ దిశగా మళ్లించనున్నారు. ఇక ఆర్‌సిఐ రోడ్ నుండి వచ్చే వాహనాలను బాలాపూర్ ఎక్స్‌రోడ్‌కు అనుమతించరు. ఆయా వాహనాలన్నీ ఎడమవైపునకు గణేశ్ విగ్రహం నుండి బాలాపూర్ వరకు మళ్లిస్తారు. ఆనంద్‌బాగ్ ఎక్స్‌రోడ్ నుండి సఫిల్‌గూడ జంక్షన్ వరకు జనరల్ ట్రాఫిక్‌ను అనుమతించారు. వీరిని మల్కాజిగిరి ఎక్స్‌రోడ్ నుండి ఉత్తమ్‌నగర్ ఆర్‌యూబి దిశగా మళ్లిస్తారు. సాయిరాం థియోటర్ నుండి వచ్చే వారిని మిర్‌జల్‌గూడ వరకు అనుమరించరు. వీరిని మల్కాజిగిరి ఎక్స్‌రెడ్ నుండి అనుటెక్స్ దిశగా మళ్లిస్తారు.

బండి సంజయ్‌కి ఘన స్వాగతం

కంటోన్మెంట్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ గురువారం కంటోన్మెంట్ నియోజ కవర్గంలో చేపట్టి న 4వ విడత ప్రజా సంగ్రామ యాత్రకు అనూహ్య స్పందన లభించింది. కూకట్‌పల్లి, బాలనగర్ నుంచి కంటోన్మెంట్ నియోజకవ ర్గం పరిధిలోని ఎయిర్‌పోర్ట్ వద్ద బిజెపి సీనియర్ నాయకులు, మ హిళలు పెద్ద సంఖ్యలో బండి సంజయ్‌కి ఘన స్వాగతం పలికారు. మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలు, పోతరాజులు, మేళ తాళాలతో బండి సంజయ్‌కి ప్రజా సంగ్రామ యాత్రకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ విజయరామారావ్, మాజీ ఎంపీ వివేక్, బిజెపి జాతీయ నాయకుడు మురళీధర్ రావ్, రాష్ట్ర కార్యవర్గ ఎసభ్యుడు, కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు బానుక నర్మధ, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు బిజెపినాయకులు బి.ఎన్.శ్రీనివాస్, బానుక మల్లికార్జున్, నాయుడు ప్రకాశ్, రజనీ రెడ్డి, కపిల్ భరాబరీ, టోపి శంకర్, విజయానంద్, చిన్న వీరయ్య, రాపోలు మాధురి, టీ.ఎన్.మురారి, ఓం ప్రకాశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బండి సంజయ్

విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : సెప్టెంబర్ 17 (రేపు)జరిగే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సం దర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చ

సెక్రటేరియట్‌కు అంబేడ్కర్ పేరు పెట్టడం పట్ల తెలంగాణ బిసి జాగృతి హర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహేబ్ అంబేడ్కర్ పేరు పెట్టాలని ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర రావు నిర్ణయించడం పట్ల తెలంగాణ బిసి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళీ కృష్ణ, వర్కింగ్ ప్రసిడెంట్ బి. లింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్ రావు, పుట్ట యాదగిరిలు గురువారం నాడొక ప్రకటలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన పరిపాలనా సముదాయ భవనం అయిన సెక్రటేరియట్‌కు భారత సామాజిక దార్శనికుడు మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ పేరును పెట్టాలని నిర్ణయించడం తెలంగాణ ప్రజలందరికీ నిజంగానే గర్వకారణం అని అన్నారు. అంబేడ్కర్ పేరు పెట్టేందుకు గాను ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారని వారు గుర్తు చేశారు. భారత నూతన పార్లమెంటు భవనానికి కూడా డాక్టర్ అంబేడ్కర్ పేరును పెట్టాలని ఏదో ఆశామాషీకి కోరుకున్న విషయం కాదని కూడా సిఎం చెప్పారన్నారు. భారతదేశ గౌరవం మరింత ఇనుమడించబడాలంటే అంబేడ్కర్ పేరును మించిన మరో పేరు లేదనే విషయాన్ని ఇటీవల అసెంబ్లీ సాక్షిగానే సిఎం కెసిఆర్ వెల్లడించారన్నారు.

సెప్టెంబర్-17 ముమ్మాటికి విమోచనమే

మెహిదీపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : సెప్టెంబర్-17 ముమ్మాటికి విమోచనమేనని బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండుయాదవ్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే టీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల నేతలు విలీనము, విద్రోహము గా చరిత్రను వక్రీకరిస్తూ కార్యక్రమాలను నిర్వహించడం సిగ్గుచేటని, దీనిని యావత్ తెలంగాణ ప్రజలు సహించరన్నారు. అమృత్ మహోత్సవాల్లో భాగంగా కార్వాన్ నియోజకవర్గం బీజేవైఎం ఆధ్వర్యంలో గోల్కొండ కోట నుంచి జియాగూడ పురాణాపూల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాండుయాదవ్, బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు సెప్టెంబర్-17 అన్నారు. తెలంగాణ ప్రజల పోరాటం, సర్దార్ వల్లాభాయ్ పటేల్ చొరవతో యావత్ తెలంగాణవాసులు నిజాం నియంతృత్వ, రజాకార్ల అరాచకాల నుంచి విముక్తి పొంది స్వేచ్ఛా వాయు వులు పీల్చిన రోజన్నారు. బైక్‌ర్యాలీలో నాయకులు డిజ్వర్‌సింగ్, ఆకుల గోవర్ధన్, నాగేం ద్రప్ర కాష్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కట్టా నర్సింగ్‌రావు, హీరాసింగ్, శ్రావంత్, మధుసూదన్,రాజా, ఆకాష్‌సింగ్ బీజేవైఎం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న బీజేపీ, బీజేవైఎం నాయకులు

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి మహిళలు

కంటోన్మెంట్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక నివాసం నుంచి బిజెపి మహిళా మోర్చా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సికింద్రాబాద్ మీదుగా చార్మినార్ వరకు సాగింది.

ఆసరా పథకం నిరుపేదలకు వరం

- కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చటంలో భాగంగానే నిరుపేదలకు ఆసరా పథకంలో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు, వంటరి మహిళలకు కొత్తపింఛన్లను మంజూరీ చేస్తున్నారని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద అన్నారు. చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలులో మొత్తం 540మంది అర్హులైన వారికి ఆసరా గుర్తింపు కార్డులను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ విప్లవాత్మకంగా ప్రవేశపెడుతున్న పథకాలకు ప్రజల్లో ఆదరణ లభిస్తుందన్నారు. రాష్ట్రంలో పేదలను ఆదుకుంటూ పేదలపాలిన దేవుడుగా మారారని కొనియాడారు. మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేద, సామాన్య ప్రజలకు ఈపథకాలు చిరస్థాయిగా గుర్తిండిపోతాయన్నారు. మాటలతోపాటు చేతలప్రభుత్వంగా నిలుస్తుందని కొనియాడారు. ప్రధానంగా చింతలడి విజన్ పరిధిలో పేదప్రజల కోసం ప్రభుత్వం మరింతమంది లబ్దిదారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో మక్సూద్ అహ్మద్, బండారు వరప్రసాద్‌గుప్తా, శేఖర్‌రావు, వికలాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షులు బీసు వెంకటేశ్‌గౌడ్, భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు అల్లాబకాష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాంభయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి, ప్రభాకర్‌గుప్త, భూమయ్య, ఖురేశీ, మహిళా నాయకులు మెహరున్నిస్సా బేగం, విజయలక్ష్మి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కె.పి.వివేకానంద్

కెసిఆర్ నిర్ణయిం పట్ల దళిత సంఘాలు హర్షం

అంబేద్కర్ విగ్రహం వద్ద జాతర

సైఫాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త : నూతనంగా నిర్మిస్తున్న సచివాలయంకు రాజ్యాగం నిర్మాత డా బి.ఆర్.అంబేద్కర్ పేరు పెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించడం పట్ల అనేక మంది టిఆర్ఎస్ నేతలు, వివిధ దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. గురువారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, దళిత సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. బాణాసంచా కాల్చారు. మిఠాయిలు పంచారు. డప్పులు మ్రోగించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, కె. ప్రభాకర్, వివిధ సంస్థల ఛైర్మన్‌లు టిఆర్ఎస్ నేతలు ఎంఎన్ శ్రీనివాస్, వివిధ దళిత సంఘాల నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నూతన సచివాలయంకు అంబేద్కర్ పేరు పెడతామని నిర్ణయించడం గొప్ప పరిణామమని, దేశం గర్వించదగ్గ విషయమన్నారు. ఇలాంటి నిర్ణయాన్ని దేశంలో ఇప్పటి వరకు ఎవరూ తీసుకోలేదన్నారు. కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను దేశం యావత్ హర్షిస్తున్నాయని అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, దేశం అనుసరిస్తున్నదన్నారు. కెసిఆర్ రాజకీయ పార్ట పెట్టాలని దేశం ఆహ్వానిస్తున్నదని చెప్పారు.

హర్షం వ్యక్తం చేస్తున్న దళిత సంఘాల నేతలు

అక్కిరాజు రమాపతిరావుకు 'వీక్షణం' జీవన సాఫల్య పురస్కారం ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : 'వీక్షణం వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.గీతామాధవి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత అక్కిరాజు రమాపతిరావుకు 'వీక్షణం' జీవన సాఫల్య పురస్కారాన్ని అందించి గౌరవించారు. వీక్షణ దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును మేడసాని మోహన్, కోమటి జయరామ్ చేతులమీదుగా అక్కిరాజు రమాపతిరావు అందుకున్నారు. ప్రముఖ కవులు, రచయితలు పాలడుగు చరణ్, డాక్టర్ వేమూరి వేంకటేశ్వరరావు, సుభాష్ పెద్దు, వేణూసూరి, మధు తదితరులు పాల్గొని ప్రసంగించారు. అపరాజిత(గత 30ఏళ్ళ స్త్రీవాద కవిత్వం), ఆసింట (డాక్టర్ కె.గీత కవిత్వం-పాటలు) పుస్తకాల ఆవిష్కరణలను కూడా గావించగా వీక్షణం ప్రత్యేక సంచికలను ఆవిష్కరించారు. 'కొత్తకథ దశ-గమనం' అంశంపై జరిగిన చర్చ కె.మృత్యుంజయుడు అధ్యక్షతన జరగ్గా కార్యక్రమంలో డాక్టర్ ఎ.కె.ప్రభాకర్, డాక్టర్ కె.వి.రమణారావు ప్రసంగించారు. తల్లాప్రగడ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో కవులు తాటిపర్తి బాలకృష్ణారెడ్డి, షంశాద్, శిశి ఇంగువ, దాలిరాజు, కృష్ణకుమార్ పిల్లలమర్రి, వికాస్ విన్నకోట, శ్యామ్‌సుందర్ పుల్లెల, సుమలత మాజేటి, మల్లవరపు సాయికృష్ణ, ఆచంట స్వామి తదితరులు కవితాగానం చేశారు. ప్రముఖ సాహితీవేత్త కిరణ్ ప్రభ 'సాహితీ క్విజ్' నిర్వహించి ప్రసంగించారు. 2012 నుంచి అమెరికాలోని కాలిఫోర్నియా, బే అరియాలో 'వీక్షణం' సాహితీ వేదిక ఆధ్వర్యంలో ప్రతి నెల సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

గీతామాధురి రచించిన పుస్తకాలను ఆవిష్కరించిన దృశ్యం

మానసిక ప్రశాంతతకు, ధృడత్వానికి క్రీడలు అవసరం

- ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

మెహిదీపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : మానసిక ప్రశాంతతకు, శరీర ధృడత్వానికి క్రీడలు ఎంతో అవసరమని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ కుంట సాలార్ ఈ మిలత్ పార్కులో జీహెచ్ఎంసీ ఆధ్వ ర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. యాంత్రికంగా మారుతున్న మానవుని జీవితం ప్రశాంతంగా, ధృడంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరన్నారు. అందుకు అనుగుణంగానే జిమ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జీమ్‌లను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, జీహెచ్ఎంసీ కార్వాన్ -13 డిప్యూటీ కమిషనర్ నర్సింహ్మ, డిప్యూటీ ఈఈ రామకృష్ణ, మజ్లిస్ నేతలు స్థానికులు పాల్గొన్నారు.

జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. గత జనవరిలో విశాఖపట్నం బీచ్‌లో రసూల్‌పురాకు చెందిన ముగ్గురు యువకులు ప్రమాదశాత్తూ మృతి చెందారు. వారిలో శివకుమార్ కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల బీమా చెక్కును గురువారం గృహ లక్ష్మీ కాలనీలో ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, సదానంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న

పోలీసు విధులకు ఆంటంకం కలిగించిన ఓ వ్యక్తికి 8 రోజులు జైలు శిక్ష

మలక్‌పేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించిన ఓ వ్యక్తికి 8 రోజులు జైలు శిక్ష పడిందని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. నలీంనగర్ వెస్ట్ ప్రశాంత్‌నగర్‌కు చెందిన చినయ ఆంజనేయులు కుమారుడు చినయ నరేష్ (33) ఈనెల 10 తేదిన రాత్రి వినాయక నిమజ్జనం నందర్భంగా డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించి విధులను ఆటంకపరిచాడు. బహిరంగ ప్రదేశంలో న్యూసెన్స్ చేసినందుకు అతనిపై కేసు నమోదు చేసి నాంపల్లి 7వ స్పెషల్ కోర్టు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా... అతనికి 8 రోజులు జైలు శిక్ష విధించారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నరేష్ హైద్రాబాద్ (మలక్‌పేట గంజ్) మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఉన్నారు.

దేశరక్షణలో సైనికుడు-సాహిత్యంలో కవి విఆర్ విద్యార్థి

నాంపల్లి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : దేశ రక్షణలో భాతర వాయుసేనలో ఒక సైనికుడుగా పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో జరిగిన యుద్ధాలలో వీరోచితంగా పాల్గొనడంతోపాటు సాహిత్యంపట్ల ఎంతో మక్కువతో గత మూడున్నర దశాబ్దాలుగా కవిత్వం వ్రాస్తున్నానని ప్రముఖ కవి వి.ఆర్.విద్యార్థి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బొగ్గులకుంట సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో 13 నుండి 20వ వరకు వారం రోజులపాటు జరుగుతున్న 65ఏళ్ల ప్రాయందాటిన ప్రఖ్యాత కవి పండితులు, ప్రముఖుల స్వీయసాహిత్య జీవిత విశేషాలను ఆవిష్కరింపజేసే ఉపన్యాస పరంపర పరిణతవాణి ప్రసంగాల కార్యక్రమంలో మూడవరోజు గురువారం ఉదయం 11గంటలకు వి.ఆర్.విద్యార్థి 103వ ప్రసంగం కావిస్తూ ఓరుగల్లు సమీపంలోని గవిచెర్ల గ్రామంలో 1945లో జన్మించిన తాను జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాలతో ఎంతగానో ప్రభావితుడయ్యానని, కాళోజీ సోదరులతో చివరి వరకు అవినాభావ సంబంధంతో సన్నిహితంగా మెలగడమే కాక కవిత్వపరంగా వారి ప్రశంసలుందుకున్నానని వివరించారు. సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో తెలుగు సాహిత్యంలో సైనికుడుగా, కవితా ఉన్నవారు అత్యంత అరుదని అన్నారు. ముందుగా సభకు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య స్వాగతం పలుకగా ఈ కార్యక్రమంలో పరిషత్తు కోశాధికారి మంత్రి రామా రావు, ఉపాధ్యక్షురాలు డా. ముదిగంటి సుజాతారెడ్డి తదితరులు పాల్గొన్నా రు. చివరిగా పరిణతవాణి ప్రసంగం కావించిన వి.ఆర్.విద్యార్థిని శివారెడ్డి, చెన్నయ్య, రామారావు తదితరులు ఘనంగా సత్కరించారు. నాలుగవ రోజు ప్రముఖ సాహితీవేత్త విహారి (జె.ఎస్.మూర్తి) పరిణతవాణి 104వ ప్రసంగం శుక్రవారం సాయంత్రం 5గంటల నుంచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

సత్కరిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, రామారావు

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం

- సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్

నాంపల్లి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డ సూచనల మేరకు మెట్రో పాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్ ఎస్ఆర్‌డి రెయిన్‌బో హోమ్‌ను సందర్శించి అక్కడి విద్యార్థులతోపాటు మాట్లాడుతూ పిల్లలు చక్కగా చదువుకోవడంతోపాటు మానసిక, శారీరక దృఢత్వానికి ప్రతీరోజు ఆటలు, క్రీడలు, వ్యాయామం, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారికి నచ్చిన వాటిలో బాగా రాణించాలని బోధించారు. అనంతరం హోమ్ పరిసరా లను, పరిశుభ్రతను, వంటగదిని, వంటలను స్వయంగా పరిశీలించడమే కాకుం డా పిల్లలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నదీ తెలుసుకొని వాటికి పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు నేర్చుకొన్న క్రీడలు, కరాటే తదితరాలను ప్రదర్శించారు. చివరిగా రాధిక జైశ్వా ల్ పిల్లలంతా బాగా చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని, ఉన్నత చదువులతో అత్యున్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రసిక కాలియా హోమ్‌కి వాటర్ కూలర్‌ను ఉచితంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో రెయిన్‌బో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న రాధిక జైశ్వాల్

వినతిపత్రం అందజేస్తున్న ఇటుక శ్రీ కిషన్ మాదిగ

పార్లమెంట్‌లో ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

కంటోన్మెంట్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : పార్లమెంట్‌లో ఎస్సీవర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీకిషన్‌మాదిగ గురువారం బోయిన్‌పల్లిలో బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, మంద మధుకర్, కొంపల్లి శ్రీకాంత్, బ్యాగరి నర్సింహ్మ, కొమురయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్ల సేవలు అమోగం

జంపనప్రతాప్

ఇంజనీర్లను సన్మానిస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : ప్రాజెక్టులు, బహుళ అంతస్థులు నిర్మించడమే కాకుండా ప్రజా సమస్యల పరిషా ్కరం కోసం చిన్న చిన్న పనులు పూర్తి చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఇంజనీర్ల సేవలు అమోగమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని గురువారం కంటోన్మెంట్ బోర్డులో పనిచేస్తున్న చీఫ్ ఇంజనీర్ గోపాలక్రిష్ణ దాస్, ఇంజనీర్లు ఫనికుమార్, రాములు, తరుణ్ రెడ్డిలకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డుకు చెందిన నాయకులు డిబి.దేవేందర్, టింకూ గౌడ్, దశరత్, అడ్వకేట్ సాల్‌మన్ పాల్గొన్నారు.

రక్తదానం చేయడం ఎంతో గొప్పది

చిక్కడపల్లి : రక్తదానం చేయడం ఎంతో గొప్పది అని ప్రముఖ పారిశ్రామికవేత్త పీవీ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ పీవీ.ప్రభాకరరావు అన్నారు. పీవీ నరసింహారావు బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రభాకరరావు ప్రారంభించి ప్రసంగించారు. త్వరలోనే కొంత మంది ప్రాత్రికేయులకు హెల్త్‌పాలసీని చేయించడానికి కృషిచేస్తానని, దీపావళికంటే ముందే ఈ పత్రాలను అందిస్తామన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి

చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

-మనోజ్‌రెడ్డి

సైఫాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్‌నగర్ డివిజన్‌లో వేలాది మంది విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. డివిజన్‌లోని ముత్యాల్‌బాగ్‌లోని బసీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ర్యాలీలో ఉత్సహంగా పాల్గొన్నారు. అనంతరం మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల చిన్నారుల ఆరోగ్యం దెబ్బతింటుందని, పిల్లలు మట్టి తినవడం వల్లనే ఈ నులిపురుగులు వ్యాప్తి చెందుతాయని చెప్పారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏడాడి ప్రత్యేక నులిపురుగుల నిర్మూలన దినోత్సవాని ్న నిర్వహించి ప్రజల్లో చైతన్యం పెంచుతుందన్నారు. వైద్యుల సూచనలకు అనుగుణంగా పిల్లలకు మందులు ఇచ్చి నులిపురుగుల నుంచి కాపాడాలని ఆయన సూచించారు.

అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్‌లు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధం

సైఫాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : దేశంలో కేవలం 7 శాతం మాత్రమే అగ్రవర్ణాల వారు ఉన్నారని, వారిలో రెండు శాతం మాత్రమే పేదలు ఉన్నారని, వీరికి 10 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణయాదవ్ ఆరోపించారు. అగ్రవర్ణాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కేటాయించడంతో విద్యా, ఉద్యోగ రంగాలలో బిసిలు 10 శాతం రిజర్వేషన్‌లు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బిసిలకు జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించకుండా ప్రభుత్వాలు అరకోరగా ఉన్న రిజర్వేషన్‌లను ఎత్తివేయడం వెనుక కుట్ర దాగి ఉందని, బిసిలను రాజకీయంగా సమాధి చేయడానికి కుట్ర ఉందన్నారు. తెలుగు రాష్ట్రాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్‌లు ఉంటే 22 శాతానికి ప్రభుత్వాలు తగించాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిసి డిక్లరేషన్ ప్రకటించి జనాభా దామాషా ప్రకారం బిసిలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు కేటాయించిన పార్టీలకు మాత్రమే బిసి సేన మద్దతు ఉంటుందని చెప్పారు.

సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టడాన్ని స్వాగతిస్తున్నాం

తార్నాక, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : అంబేద్కర్ దార్శనికతతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అలాంటి మహోన్నత వ్యక్తి పేరుపెట్టడం రాష్ట్రానికి గర్వకారణం అని టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగబాలు పేర్కొన్నా రు. సీఎం కేసీఆర్ సచివాలయానికి పేరుపెట్టేందుకు కృషి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ సాయంత్రం ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిశేకం చేశారు. ఈ సందర్భంగా తుంగబాలు మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ సీఎం తీసుకోని నిర్ణయాన్ని సీఎం కేసీఆర్ తీసుకున్నారని ఈ నిర్ణయం చారిత్రాత్మకం అని ఆయనకు కృతజ్ఞులు అన్నారు. కేంద్రం కూడా పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి స్వామి, రమేష్ ముదిరాజ్, హాహేష్, భీమ్, జంగయ్య, రమేష్ గౌడ్, వేణు, రవి, రామక్రిష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కెసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తుంగబాలు

అంబర్‌పేటలో కబ్జా అయిన చెరువులేవో నిరూపించాలి

- బండి సంజయ్‌కు టిఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి సవాల్

హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు టిఆర్ఎస్ సీనియర్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. అంబర్‌పేట చెరువును కబ్జాకు పాల్పడినట్లు నిరూపించాలని నియోజకవర్గం టిఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాజకీయా ల నుండి తప్పుకోవాలన్నారు. అంబర్‌పేటలోని మొహిన్ చెరువును తెలంగాణ రాష్ట్రం వచ్చాక తాను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకుపోగా, 20 కోట్లతో ఈ చెరువును అభివృద్ధి చేసిన ఘనత తమ పార్టీదన్నారు. అంబర్‌పేట బతుకమ్మకుంటకు సంబంధించి 2002లో సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత తాను పొజిషన్ తీసుకున్నానని, ఆరోపణలు చేసేముందు ఆధారాలు చూడాలని ఆయన సూచించారు. తాను నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్‌చార్జీగా వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములు అక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంబర్‌పేట ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో మూసికి సంబంధించిన భూములు అక్రమణకు గురయ్యాయని, వాటిని అడ్డుకోవడంలో కిషన్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. బిజెపి అబద్దాల పార్టీఅని, ఆపార్టీలో ఉన్న నాయకులు కూడా అవినీతి, అక్రమాలతో బతుకుతున్నవారేనని అన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు